18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 09 డిసెంబర్ 2024 | పేజీలు 9

## అధికారులూ..
# ఏం చేస్తున్నారు?

నిబంధనలకు పాతరేసి యథేచ్ఛగా ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించిన విశ్వంభరా...

ప్రవేశ పరీక్ష నిర్వహించకూడదని రూల్ ఎక్కడుందని బుకాయింపు..

మేము ఏ శాఖ పరిధిలోకి వస్తామో మాకే తెలియదు అంటూ వితండవాదం...

పదవ తరగతి పరీక్షలకు ముందు ప్రవేశ పరీక్షలు దేనికి సంకేతం..

ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మ నూన్యతకు గురైతే ఎవరిది బాధ్యత..

04

అధికారుల ఉదాసీనతతో చెలరేగిపోతున్న కోచింగ్ సెంటర్లు



బంజరు భూములు పంట పొలాలు అయ్యేది ఎన్నడు?

సాగునీటి అవసరాలకు నిరీక్షణ

చిలమత్తూరు మండల పంట పొలాలలో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కేనా?

రాయలసీమ రతనాల సీమగా మారేనా?

రాయలసీమ ప్రాంతానికి వర ప్రసాదినిగా ఉన్న హంద్రీనీవా కాలువ పారేనా?

కూటమి ప్రభుత్వంలోనైనా రైతుల కళ్ళల్లో ఆనందం కురిపించేనా?

## సాగునీటి కోసం
# రైతన్నల ఎదురుచూపు!



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :

శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రం దేమకేతేపల్లి గ్రామ సమీపాన ప్రయాణిస్తున్న హంద్రీ నీవా కాలువలో నీళ్లు పారి రైతుల కళ్ళలో కూటమి ప్రభుత్వంలోనైనా హంద్రీ నీవా కాలువలో వస్తాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిండుగా నీళ్లతో కళకళలాడుతున్న హంద్రీ నీవా కాలువ గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వంలో కంప చెట్లతో నిండి కళా విహీనంగా మారాయి.

“ ఒకటంటే ఒక చెరువుకు కూడా నీళ్లు వదిలిన దాఖలాలు లేవు. దీంతో ఆయాకట్ట రైతులు పంట సాగుకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువల ద్వారా నీటిని మలించి బంజర భూములను సాగులోకి తీసుకురావాలని పలమార్లు మంత్రులకు విన్నవించుకున్న ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. చేసేదిలేక రైతన్నలు తమకున్న బోరు బావు లో వచ్చే అరకొర నీటితో పంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో కాలువలకు

03



## ఎన్ని ఆటంకాలు సృష్టించినా
# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
## : ఎమ్మెల్యే

శింగనమల నియోజకవర్గంలో తాను పుట్టడం అదృష్టంగా భావిస్తున్నా : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల నియోజకవర్గం అభివృద్ధికి ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా నియోజకవర్గంను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలియజేశారు.

05



9వ తరగతి విద్యార్థి చందుకు
# ఆర్థిక సహాయం
### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, తల్లిదండ్రులతో మాట్లాడుతూ చోళ సముద్రం గ్రామానికి చెందిన చందు తండ్రి నాకు ఇద్దరు కుమార్తెలు పెద్దమ్మాయి పై చదువులు

మిగతా 03 ▸▸

## నిరుపయోగంగా మారిన
# మసూద్ స్వామి షాదీఖానా



శింగనమల మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల కోసం మరీ ముఖ్యంగా పవిత్రమైన శ్రీ మసూద్ స్వామి భక్తాదుల కోసం ప్రభుత్వం అప్పటి లెక్కల ప్రకారం 30లక్షల రూపాయల నిధులతో మసూద్ స్వామి షాదీఖానా పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగింది. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే యామినిబాల నిధులు మంజూరు చేయడంతో భవన నిర్మాణ పనులు జరిగాయి. అయితే ఎన్నికల అనంతరం 2019లో వైయస్సార్ కాంగ్రేప్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భవనంను ప్రారంభించడం జరిగింది.




## 30లక్షల రూపాయల నిధులు నిరుపయోగమేనా..?

ప్రభుత్వాలు మారినా ప్రజలకు అందుబాటులోకి రాని కమ్యూనిటీ హాల్




శింగనమల,మేజర్ న్యూస్ :

అయితే ఇప్పటి వరకు కూడా కమ్యూనిటీ హాల్ నిరూపయోగంగానే మారిందని కనీసం ఇప్పుడైనా ఇప్పటి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అయిన తగు చర్యలు తీసుకుని షాదీ ఖానాను దర్గాకో లేదంటే పంచాయితీకో అనుసంధానం చేసి ఉపయోగంలోకి తీసుక రావాలని పలువురు ముస్లిం, మైనార్టీ సోదరులు కోరుతున్నారు. శింగనమల మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన మసూద్ స్వామి దర్గా

మిగతా 02 ▸▸



# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## అప్పుల వారి బాధ తాళలేక ఘటన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని కమలానగర్లో తలారి నాగరాజు అనే వ్యక్తి విషపు ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. నగరంలోని గుల్జార్ పేటకు చెందిన అతను తన సోదరి ఇంటిలో ఉండగా గుల్జర్పేట వినాయక నగర్ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఒక్కసారిగా అప్పు చెల్లించమని ఏకంగా ఆమె ఇంటిపై దాడికి దిగారు. అతను రోజువారి వడ్డీకి సంబంధించి లక్ష రూపాయలు వడ్డీకి తీసుకున్నాడని గత ఐదు రోజులుగా క్రమం తప్పకుండా మొత్తం చెల్లించాడన్నారు. అయితే శనివారం ఆదివారం రెండు రోజులు డబ్బులు అందించకపోవడంతో ఒక్కసారిగా వారు దాడులకు పాల్పడేందుకు వారి సోదరి ఇంటి వద్దకు చేరుకున్నారు. వారిని వారి కుటుంబ సభ్యులను ఇష్టానుసారంగా మాట్లాడి తీవ్ర మనస్థాపానికి గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన అతను విషపు ద్రావకం తాగే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి గతంలో కూడా ఓ మహిళను వారు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచినట్లు వీడియోలో పూర్తి స్థాయిలో వైరాలయ్యాయి.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రం ఆదర్శభారతి బ్యాంకు నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. వరి మొదటి రకం రూ.2320లు, రెండో రకం రూ.2300ల ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వరి ధాన్యం పట్టుటకు సంచులు కూడా ప్రభుత్వమే అందిస్తుంది అన్నారు ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులును పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలే కుర్తి లాలప్ప, ఆనందరాజు, అనిల్ చౌదరి, చాంద్ భాష, కవిటు మాబు, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# శంఖారావ బహిరంగ సభకు తరలిరండి : విశ్వహిందూ పరిషత్ పిలుపు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం 11వ వార్డు మోడల్ కాలనీ నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన విజయవాడలో జరుగు హిందూ శంఖారావానికి సంబంధించి మోడల్ కాలనీ లో జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రం పంచి చలో విజయవాడ స్టిక్కర్ వేశారు. మరియు హైందవ శంఖారావ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని హిందూ శంఖారావ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, వేణుగోపాల్ స్వామి, గంగరాజు, అశ్వర్థ, రమేష్, నాగేంద్ర, శివప్ప, జగప్ప, గణేష్, జస్వంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో కనకదాసు జయంతి వేడుకలు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు, నాయన పల్లి గ్రామంలో కురుబ సామాజిక వర్గానికి చెందిన మహిళలు కనకదాసు జయంతి సందర్భంగా జ్యోతులు మోస్తూ భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ వారి భక్తిని చాటుకున్నారు. అలాగే రెండు గ్రామాల్లో పండగ లాంటి వాతావరణం నెలకొన్నది. ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాలు చెందినకురుబ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు గ్రామస్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## నిరుపయోగంగా మారిన

# మసూద్ స్వామి షాదీ ఖానా

▸▸ మొదటి పేజీ తరువాయి

కోసం, ముస్లిం,మైనార్టీల కోసం ప్రభుత్వం ఎర్పాటు చేసిన మసూద్ స్వామి షాదీఖానా పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న అది నిరుపయోగంగా మారిందని పలువురు మసూద్ స్వామి భక్తాదులు, ముస్లిం, మైనార్టీ సోదరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సహకార గ్రామీణ నీటిపారుదల సంస్థ ఆధ్వర్యంలో మైనార్టీ సంక్షేమం కోసం విడుదల చేసిన నిధులు 30 లక్షల రూపాయలు మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తయి ప్రారంభం అయ్యి నిరుపయోగంగా మారింది. ముస్లిం, మైనార్టీలు సౌకర్యం కోసం కమ్యూనిటీ హాలు ఎర్పాటు చేశారు.అయితే అది వినియోగించుకుంటే వివాహ,శుభ కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి మసూద్ స్వామి దర్గాకు వచ్చిన వారికి ఎంతో ఉపయోగకరంగా వుంటుంది.ముస్లిం,మైనార్టీలతో పాటు గ్రామస్తులు ఎవైనా సమావేశాలు నిర్మహించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా వుంటుంది.అధికారికంగా మసూద్ స్వామి షాదీఖానా పూర్తవడంతో పాటు 20,07,2019 ప్రారంభించి వదిలిపెట్టారు.అయితే ఈ షాదీఖానా నిర్వహణ మసూద్ స్వామి దర్గా వారు చూసుకోవాలో లేక పంచాయితీ వారు చూసుకోవాలో తెలియనీ పరిస్థితి ఎర్పడినట్లు తెలుస్తోంది. అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని కనీసం ఇప్పుడైనా షాదీఖానాను ఉపయోగంలోకి తీసుకరావాలని పలువురు కోరుతున్నారు. 30 లక్షల వ్యయంతో నిర్మించిన షాదీఖానా నిరుపయోగంగా మారడంతో ఆ ప్రాంతంలో కొంతమంది ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని పలువురు తెలియజేస్తున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే పక్కనున్న పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం,దిద్దికేయాల ఆంజనేయస్వామి దేవాలయం, పవిత్రమైన మసూద్ స్వామి దర్గాల పవిత్రత దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన భవనాలు అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన కాలనీలకే సిసి రోడ్లు...

# 18ఏళ్ల కాలనీకి మోక్షం లేదా ?



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న కాలనీ లలో సిసి రోడ్లు నిర్మించారు, గాని 18సంవత్సరాలుగా ఉంటున్న కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం బాధాకరం అని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాళ్ళోను ఆ వీధి కి మోక్షం లేదా చిన్న పాటి వర్షం కురిసిన ఇబ్బందులు ఇంకెన్నాళ్ళు ఈ చీకటి బ్రతుకులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలను చేపట్టినప్పటికీ అ వీదికి సీసీ రోడ్ నిర్మాణం చేపట్టలేదు బ్రహ్మసముద్రం గ్రామంలో కొన్ని చోట్ల జన నివాసం లేని చోట్ల కూడా రోడ్డు నిర్మాణం కు చర్యలు చేపడుతున్నారంటే నాయకులకు ఆ వీధి నివాసులు పట్ల కోపమెందుకు ప్రశ్నిస్తే లొకేషన్ లేదు, గతంలో మేము ఆ వీధి మరిచి పోయాం అంటూ పొంతనలేని సమాధానం చెబుతున్న నాయకులు శుక్ర, శని వారాల వరకు రోడ్డు వేస్తామంటూ స్థానిక ఓ నాయకుడు హామీ ఇవ్వడంతో ఆ కాలనీవాసులు వారు సొంత డబ్బుతో పైప్ లైన్ వేసుకుని సిద్ధంగా ఉన్నారు. తర్వాత ఇప్పుడు వేయలేమాంటూ నాయకుడు చెప్పడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆ కాలనీవాసుల పెద్దలు స్థానిక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో చేసి ఆ వీధికి రోడ్డు వేసేలే చర్యలు తీసుకోవాలని ఆ వీధి వాసులు కోరుచున్నారు. కణేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామంలో ఉన్నటువంటి టీడీపీ నాయకులు ప్రస్తుతం పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మంజూరైనా సీసీ రోడ్లు ఆ గ్రామంలో వేసిన రోడ్ల వలన అక్కడ నివసిస్తున్న ప్రజలు ప్రస్తుతం ప్రబళుతున్న రోగాల భారీనా పడకుండా, వర్షా కాలంలో వీధులు బురద మయం కాకుండా చూడాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిబంధనలను తుంగలో తొక్కి, వారికి ఇష్టం వచ్చినట్టు ఏరియాలను సెలెక్ట్ చేసుకుని, గత 18 సంవత్సరాలుగా నివసిస్తున్న ఓ కాలనీపై వివక్ష చూపుతూ, జన సంద్రోహం లేనిచోట వారికి అనుకూలంగా ఉన్నవారికి మాత్రం రోడ్లు వేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడే కాకుండా ఆ గ్రామంలో పలుచోట్ల కూడా డ్రైనేజీ, సిసి రోడ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న, స్థానిక నాయకులు మాత్రం వాటినేమి పట్టించుకోకుండా వారికి ఇష్టం వచ్చిన చోట గతంలో లొకేషన్( జియో ట్యాగ్ ) చేశారని సమాచారం. కావున స్థానిక ఎమ్మెల్యే మా గ్రామం పై చొరవ చూపి మరికొన్ని సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటుకు చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఓ కాలనీవాసులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నా ఇల్లు ఖాళీ చేయాలని ఇంటి ముందు పశువులు కట్టేశారు

**-న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గత 20ఏళ్లుగా నేను కాపురం ఉన్న ఇంటిని బలవంతంగా ఖాళీ చేయించాలన్న కుట్రలో భాగంగా ఉద్యేశ పూర్వకంగా ఇంటి ముందు పశువుల కట్టేసి నాకు ఇబ్బందులు పెడుతున్నారని, నాకు న్యాయం చేయాలని బాధితురాలు రామంజినమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గోరంట్ల మండలంలో మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కాపురం ఉన్న రామంజినమ్మ ఇంటిని ఎలాగైన ఖాళీ చేయించాలని గత కొంత కాలంగా ఇదే గ్రామానికి చెందిన కొందరు కక్ష కట్టుకొని తాను నివాసం ఉన్న ఇంటి ముందు పశువులను ఇంటికి అడ్డంగా కట్టేసి నాకు ఇబ్బందులు పెడుతున్న వారిని నా ఇంటికి అడ్డంగా పశువుల ఎందుకు కట్టేశారు అంటూ నేను ప్రశ్నిస్తే నీకు దిక్కున్నా చోట చెప్పుకోపో మేము ఇక్కడే పశువుల కట్టేస్తాం అంటూ తనపై నానా దుర్భాషలు అడుతునట్లు బాధితురాలు రామంజినమ్మ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నాకు న్యాయం చేయాలని స్థానిక సిఐ బోయ శేఖర్ ను వేడుకున్నారు గతంలో సైతం తాను కాపురం ఉన్న ఇంటిని స్వాధీనం చేసుకోవడానికి పలుమార్లు ప్రయత్నం చేశారని తనపై దౌజన్యం చేశారని ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లకు ఫిర్యాదు చేసి తనకు న్యాయం చేయాలని విన్నవించినట్లు బాధితురాలు రామంజినమ్మ తెలిపారు. పైగా తాను ప్రస్తుతం కాపురం ఉంటున్న ఇంటి వ్యవహారం పెనుగొండ సివిల్ కోర్టు నందు ఓఎస్ నెంబర్ 401 అఫ్ 2023 కింద కేసు కోర్టులో నడుతుందని బాధితురాలు రామంజినమ్మ పోలీసులకు వివరించారు. గతంలో కూడా పలుమార్లు పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని నాకు న్యాయం చేస్తామని తన చేత సంతకాలు పెట్టిచుకునట్లు బాధితురాలు రామంజినమ్మ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సిఐ బోయ శేఖర్ బాధితురాలు రామంజినమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించి ఎస్ఐ బాబు స్వయంగా కొత్తపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ ఏమి జరిగిందో విచారించాలని సిఐ శేఖర్ ఆదేశించారు. దీంతో బాధితురాలు రామంజినమ్మ ధైర్యంగా స్వగ్రామం కొత్తపల్లిలోని తన ఇంటికి వెళ్ళగానే తన ఇంటిపై కన్నేసిన వారు వచ్చి మాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా అంటూ తనపై బాధితురాలు రామంజినమ్మపై విచక్షణ రహితంగా దాడిచేసి గాయపరచినట్లు బాధితురాలు రామంజినమ్మ హిందూపురం ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతునట్లు ఆమె తెలిపారు. పోలీసులు వెంటనే స్పందించి తనకు న్యాయం చేసి ఉంటే తనపై దాడి జరిగేది కాదని బాధితురాలు రామంజినమ్మ వాపోయారు.

## ఇసుకను అక్రమంగా

# తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండలంలోని ఉప్పలపాడు వద్దనుండి ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సీఐ శివ రాముడు, తాసిల్దార్ నారాయణ స్వామిలు తెలిపారు. మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై చర్యలతో పాటు వాహనాలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం ఇసుక ను ఉచితం గానే సరఫరా చేస్తుందని, వ్యాపారులు ఇలా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## దేవాలయ నిర్మాణాన్ని రాజకీయం చేయవద్దు

### అయ్యప్ప భక్తులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ పరిసరాల్లోని గొల్లపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో కొండా పొరం పోకు స్థలంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణం కోసం కంపచెట్లను తొలగించి శుభ్రం చేయడాన్ని బీఎస్పీ నాయకుడు రాజకీయం చేయడాన్ని అయ్యప్ప భక్తులు ఆక్షేపించారు. ఆదివారం వారు శుభ్రం చేసిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అయ్యప్ప మాలధారి సాయినాథ్ మీడియా తో మాట్లాడుతూ ప్రతి ఏటా పట్టణంలో 500 మందికి పైగా అయ్యప్ప మాల ధరిస్తారని తెలిపారు. కొండపోరం బోకు స్థలంలో ఆలయం నిర్మించ కోవడానికి రాజకీయ నాయకులు, అధికారులను అడిగి వారి అనుమతితో శుభ్రం చేసుకున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణం మాల ధరించిన ప్రతి అయ్యప్ప భక్తుడి కోరిక అన్నారు. ఇది ఏ ఒక్కవ్యక్తికో, కులానికో సంబంధం చినది కాదన్నారు. దీన్ని కూడా బీఎస్పీ పార్టీ చిందనూరు నాగరాజు అయ్యప్ప భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఈ ఆలయ నిర్మాణ స్థలం పై ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులపై, అనుచిత వ్యాఖ్యలు ,అబద్ధాలు మోపడం తగదని, నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. రాయదుర్గం పట్టణంలో గత కొన్ని ఏళ్లుగా అయ్యప్ప స్వామి దేవాలయం లేదని ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా దేవాలయ నిర్మాణానికి సహకరించలేదని సమాచారం మేరకు ఒక కొండ పోరంపోకు ప్రాంతాన్ని అయ్యప్ప స్వామిగుడి నిర్మాణం కొరకు చదును చేసుకున్నామని అయ్యప్ప స్వామిగుడి నిర్మాణాన్ని కూడా కొంతమంది రాజకీయ నాయకులు మట్టి దందా కబ్జాలు అంటూ ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. కొండపోరంబోకు ప్రాంతం కేవలం అయ్యప్ప స్వామి దేవాలయం కొరకు మాత్రమే చదును చేస్తున్నామని ఇందులో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు గాని వారి కుటుంబీకులకు గాని ఎలాంటి సంబంధంలేదనే విషయం గ్రహించాలని తెలిపారు. అయ్యప్ప స్వాములు చందాల ద్వారా నగదు సమకూర్చుకుని దేవాలయం కొరకు ఆ స్థలాన్ని చదును చేసినట్లు తెలిపారు. బీఎస్పీ పార్టీ చిందనూరు నాగరాజు దేవాలయ నిర్మాణాన్ని రాజకీయం చేయకుండా, స్వామి కార్యానికి అడ్డు పడకుండా సహకరించాల న్నారు. గుడి నిర్మాణాలపై కులాలు , మతాలను రెచ్చగొట్టే విధానం మానుకోవాలని బీఎస్పీ నాగరాజును హెచ్చరించారు.

## మతపరమైన వివరాల సేకరణను తక్షణమే ఆపాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో 2014 నుండి 2025 వరకు పుట్టిన ముస్లిం, మైనారిటీ పిల్లల వారి వివరాలు 24 గంటల్లో గా సేకరించి, పంపాలని అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడానికి సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున అన్నారు . ఈ మేరకు ఆయన ఆదివారం మీడియా తో మాట్లాడారు. ఐసిడిఎస్ శాఖ ద్వారా జారీ చేసిన ఆదేశాల వెనుక ఉద్దేశం ఏమిటో, ఏ లక్ష్యం కోసం సేకరిస్తున్నారో చెప్పకుండా గుట్టుగా వివరాలను పంపమని చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. ఇలాంటి వివరాలను బహిరంగంగా ప్రకటించి, పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం డిమాండ్ చేస్తోందన్నారు. ఒకవైపు కుల గణన చేయాలని సీపీఎం సహా అనేక ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా , ప్రభుత్వం మరోవైపు గుట్ట చప్పుడు కాకుండా రాజ్యాంగ విరుద్ధంగా మతపరమైన వివరాలు సేకరించడం వెనక ఎజెండా ఏమిటో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని , తక్షణమే ఈ వివరాల సేకరణను ఆపాలని డిమాండ్ చేశారు.

# సాగునీటి కోసం రైతన్నల ఎదురుచూపు

▸ మొదటి పేజీ తరువాయి

నీళ్లు వస్తాయని రైతన్నలు ఆశాభవంతో ఎదురుచూస్తున్నారు. 2014లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులకు నీరు అందించే బృహతర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఇలా 2019 వరకు హిందూపురం గ్రామీణం లేపాక్షి చిలమత్తూరు మడకశిర గ్రామీణ మండలాలలోని చెరువులకు నీరు అందించారు. దీంతో రైతన్నలు పంటలు సాగు చేసుకుని ఆర్థికంగా స్థిరపడ్డారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాలువలకు నీరు వదలకుండా కనీసం మరమ్మతులు చేయకుండా కాలయాపన చేశారు. దీంతో చెరువులకు నీరు చేరక భూగర్భ జలాలు అడుగంటిపోయాయి హిందూపురం లేపాక్షి చిలమత్తూరు పరిగి మడకశిర ప్రాంత ప్రజలకు వర ప్రధానిగా ఉన్న హంద్రీ నీవా కాలువ ప్రస్తుతం ముళ్ళ కంపులతో దర్శనమిస్తుంది. గత తెదేపా ప్రభుత్వంలో కరువు మండలాలుగా గుర్తింపు పొందిన హిందూపురం మడకశిర నియోజకవర్గంలో ని మండలంలోని చెరువులకు హంద్రీ నీవా ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ను సాగునీటిని అందించి పాడిపంటలతో సస్యశ్యామలం చేయాలన్నదే సదుద్దేశం గత వైకాపా ప్రభుత్వంఆ యా చెరువులకు చుక్కనీటిని అందించలేదు, 2021/2022 ఎగువ ప్రాంతమైన కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు పెన్న, జయ మంగలి , కుషావతి, చిత్రావతి నదులు పారడంతో చెరువులు నిండాయి. వర్షా బావ పరిస్థితుల నుంచి రైతులను ఆదుకునేందుకు తెదేపా ప్రభుత్వం హిందూపురం మడకశిర నియోజకవర్గం లో ని అన్ని చెరువులకు నీటిని మళ్లించేందుకు ప్రత్యేకంగా కాలువలను ఏర్పాటు చేశారు అయితే ఐదేళ్లుగా వైకాపా ప్రభుత్వం సాగునీటిని మళ్లించిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదపుటంచున హంద్రీనీవా కాలువ :**

రాయలసీమ ప్రజల పాలిట కల్పతరువైనా హంద్రీ నీవా కాలువ కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రమాదం బారిన పడింది లక్షలాది ప్రజలకు తాగునీరు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే రాయలసీమ ప్రజల జీవనా డి హంద్రీ నీవా ఎన్నో ఏళ్ళు గా ఇదే దుస్థితిలో జీవనం సాగిస్తున్నారు. ఇక్కడి ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా కాలువ గురించి పట్టించుకోకపోవడంతో కాలువలో ముళ్ళ చెట్లు మట్టిదిబ్బలు దర్శనమిస్తు న్నాయి. అప్పటి రాయలసీమ ప్రజల కష్టాలను చూసిన నందమూరి తారక రామారావు గారు హంద్రీ నీవా కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు రాయలసీమ ప్రజలకు వరంగా మారిన ఈ కాలవను ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఈ కాలువ నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు దీంతో గత తెదేపా ప్రభుత్వంలో రాయలసీమ చెరువులన్నీ కృష్ణాజలాలతో కళకళలాడాయి. గత ఐదు సంవత్సరాలుగా కాలువ గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం కాలవ అనేక చోట్ల శిథిలావస్థకు చేరుకుంది ముఖ్యంగా కాలువలో నీరు పారాలంటే కాలువలో ఉన్న మట్టిదిబ్బలు ముళ్ళ చెట్లను తొలగించాల్సి ఉంటుంది. వీటి గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో కాలువలో నీరు వదిలినా కూడా చెరువులకు నీరు వెళ్తాయా లేదా అన్నది అర్థం కాని పరిస్థితి కాలవ నిర్మాణం చేసేటప్పుడు కొన్ని ప్రాంతాల్లో వర్షపునీరు సైతం కాలువలో చేరుతుంది. భారీగా వర్షాలు కురిస్తే కాలువ నీరు మరియు వర్షపు నీరు చెరువులోకి వెళ్లకుండా ముళ్ళకంపలు మట్టి దెబ్బలు అడ్డు పడినప్పుడు కాలువ కోతకు గురి అవుతుంది. నీరు వదలకముందే అధికారులు ముళ్ళ చెట్లను మట్టిదిబ్బలను తొలగిస్తే నీరు సాఫీగా చెరువులకు చేరుతుంది. శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నందున ఈ సంవత్సరం హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని తీసుకువచ్చి వందలాది చెరువులను నీటితో నింపుతామని ప్రభుత్వం ప్రకటించింది వేసవిలో తాగునీటి అవసరాలు తీర్చడంలో ఈ కాలువకు ప్రత్యేక స్థానం ఉంది. కరువు ప్రాంతాలైన అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాలకు సాగునీరు తా గునీరు అందించడానికి ప్రధాన కాలువైన హంద్రీ నీవా కాలువలో పేరుకుపోయిన మూలకంపలో మట్టిదిబ్బలు తొలగించి కరువుకు నిలయమైన రాయలసీమ వరప్రసాద్ని నీళ్ల లేక నెరలిచ్చిన నల్ల రేగడి భూములను మాగానిలుగా మార్చి కృష్ణా జలాలను రాయలసీమ ముంగిటకు చేర్చి ఎత్తిపోతల పథకం ద్వారా చిలమత్తూరు మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

## 9వ తరగతి విద్యార్థి చందుకు ఆర్థిక సహాయం

▸ మొదటి పేజీ తరువాయి

చదవలేక ఇంటి దగ్గరే ఉంది. చిన్న అమ్మాయిని కూడా నేను చదివించు కోలేని పరిస్థితి ఉంది అని తెలపడం తో, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చిన్న అమ్మాయి చందుకు పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం చేస్తాను అని ప్రకటించారు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి కు విద్యార్థి వివరాలు పంపించండి అని కోరారు. కలెక్టర్ చేసిన ఆర్థిక సహాయం చేసినందుకు చందు తల్లిదండ్రులు కలెక్టర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కాలువపల్లి గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కె ముషీర్(21) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతపురంలోని జె ఎన్ టి యు దగ్గర శారద నగర్ లో నివాసం ఉంటున్న ముషీర్, సురేష్ కలిసి నవంబర్ 24వ తేదీన గొళ్ళ గ్రామానికి వెళ్లి తిరిగి అనంతపురం వెళుతుండగా కాలువపల్లి సమీపంలో ఉన్న పెన్నా నది వంతెనను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 1వ తేదీ సురేష్ మృతి చెందిన విషయం తెలిసిందే. అక్కడే చికిత్స పొందుతున్న ముషీర్ పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై కొనసాగుతున్న పోలీసుల చర్యలు..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై ప్రతిరోజు క్రమం తప్పకుండా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు లారీలు, తదితర వాహనాలను ఆపి ఆ డ్రైవర్లకు ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా...ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు... ఇలా ప్రతీ వాహనాన్ని చెక్ చేశారు. గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 982 ఎం.వి కేసుల నమోదు చేసి రూ. 2,21,625/- ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 45, డ్రంకన్ డ్రైవ్ కేసులు 02 ... ఏటిఎంల భద్రతలో భాగంగా 154 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. అదేవిధంగా తాడిపత్రి అర్బన్ పోలీసులు మట్కా బీటర్ ను అరెస్టు చేసి రూ. లక్ష నగదు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ – 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రైతులకు శూన్య వ్యయ మార్కెటింగ్ మద్దతు అందిస్తున్న బౌద్ధమార్గ్ జీవనోపాధి ఫౌండేషన్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం మండలం మల్లిపల్లి గ్రామం బౌధ్మార్గ్ జీవనోపాధి ఫౌండేషన్ ప్రధాన సలహాదారు బాకి బైరెడ్డి ఆధ్వర్యంలో ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్లు వున్నారు స్వామీ లు మల్లిపల్లి గ్రామాన్ని సందర్శించి వంకాయ, ఉల్లి, టమాటా పంటలు సాగు చేస్తున్న రైతులతో నేరుగా సమావే శమయ్యారు. శూన్య వ్యయ మార్కెటింగ్ మద్దతు పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం లక్ష్యం మధ్యవర్తులను తొలగించి, రైతులకు న్యాయ మైన ధరలు, మంచి మార్కెట్ ప్రాప్యతను నిర్ధారించడం, పథకం ద్వారా రైతులు వచ్చే లాభాలు, మార్కెటింగ్ ఖర్చుల తగ్గింపు, నేరుగా కొనుగోలు చేయడం, సరైన సమయంలో చెల్లింపులు జరగడం గురించి వివరించారు. రైతులను శక్తివంతం చేయడం మా ధ్యేయం అని, నేరుగా మార్కెట్ లింకేజీల ద్వారా గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేస్తూ, వ్యవసాయ రంగంలో స్థిరమైన వృద్ధిని తీసుకురావడమే మా లక్ష్యం అన్నారు. ప్రొక్యూర్‌మెంట్ టీమ్ పొలాలను పరిశీలించి, పంట పరిస్థితులపై చర్చించి, భవిష్యత్ కొనుగోలు ప్రణాళికలను వివరించారు. రైతులు ఈ పథకంపై ఆనందం వ్యక్తం చేసి, అధిక లాభాలు, పంట నష్టం తగ్గింపు కోసం ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. బౌధ్మార్గ్ జీవనోపాధి ఫౌండేషన్, రైతుల ఆర్థిక భద్రతను, వ్యవసాయ రంగంలో స్థిరత్వాన్ని సాధించేందుకు తమ కృషిని కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నారు.



## ఘనంగా శివాలయంలో విగ్రహ ప్రతిష్ట...

### ఆలయాభివృద్ధి కొరకు రూ.2లక్షలు విరాళం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మొరంపల్లి గ్రామంలో వెలిసిన శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మండల కన్వీనర్ రంగారెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజినప్ప, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, గ్రీన్ పార్క్ నాగరాజు, పిఏ బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, గంగాధర్, హోటల్ చంద్ర, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీదేవి, కోడికొండ బాలాజీ, సోము, నందిసప్ప, మీసేవ సూరి, తెలుగుయువత మల్లికార్జున, డీలర్ మరేష్ బాబు, విజయ్, వినోద్, హేమంత్ రాజ్, మొరంపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే బాలకృష్ణ మరియు మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కోసం రూ. 2లక్షలు విరాళం అందచేయడం జరిగింది.

## పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం

### ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు

### ఆలయ మర్యాదలతో స్వాగతం... వేదమంత్రాలతో ఆశీర్వచనాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలసి పంపనూరు వెళ్లగా.. అక్కడ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలంతా బాగుండాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్రాన్ని మరింత సమర్థవంతంగా నడిపించే శక్తినివ్వాలని పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో చాలా సేపు గడిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులను ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రా లతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎంతో మహిమ గల పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారిని దర్శించుకోవం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

### హిందూ మతం, హిందూ దేవుళ్ళపై

## ఇంత నిర్లక్ష్యమా?

### హనుమద్ వ్రత ఫ్లెక్సీలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

### అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి మాలధారులు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనుమతులు లేకుండా ఎన్నో ప్రచార ఫ్లెక్సీలు నెలల తరబడి దర్శనాలు ఇస్తున్న పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది దేవుళ్లకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్నారు. దీనిని బట్టి చెప్పవచ్చు మునిసిపల్ అధికారులు సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గుంతకల్లు మండలం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామికి సంబంధించిన హనుమద్ వ్రత ఫ్లెక్సీలను దేవాలయ అధికారులు గుంతకల్లు పట్టణంలో ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది ఎంతో నిర్లక్ష్యంతో ఆదివారం రోజున ఆంజనేయస్వామి వ్రతానికి చెందిన ఫ్లెక్సీలను తొలగించారు. దాంతో ఆంజనేయ స్వామి, అయ్యప్ప స్వామి మాల దారులు విషయం తెలుసుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దగ్గరకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపారు. మొదట్లో అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో కార్యాలయంలోని పెద్ద ఎత్తున అయ్యప్ప ఆంజనేయస్వామి మాలదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హిందూ మతము హిందూ దేవుళ్ళు హిందూ ప్రచారాలు అంటే మీకు అంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు మునుముందు జరిగితే సహించేది లేదని మునిసిపల్ అధికారుల సిబ్బంది క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### మొర్రంపల్లి గ్రామంలో నూతన శివాలయం ప్రారంభోత్సవం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలోని మొర్రంపల్లి



గ్రామంలో జనసేన నాయకులు ఉమేష్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించుకున్న శివాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన లేపాక్షి మండల అధ్యక్షుడు లోకేష్, చిలమత్తూరు మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్ భాస్కర్, కిరణ్ మోహన్, వినోద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా విస్తరణ పనులపై దృష్టి సారించండి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం జిల్లా వరప్రదాయని హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చేపట్టాలనుకున్న తమ నిర్ణయాన్ని మానుకోవాలని, కాలువ విస్తరణ పనులపై తమ దృష్టిని సాదించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో వై మధుసూదన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులతో జిల్లా రైతాంగానికి ఒనుగూరేది ఏమీ లేదని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరిగే పరిస్థితి లేదని, బోర్లలో నీటి నిల్వ ఇంకిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం పక్క జిల్లాల మేలుకోసమే కాలువ లైనింగ్ పనులు చేపడుతున్నారని, అనంత జిల్లాలో నష్టపరిచే నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గుర్తు చేశారు. అనంత జిల్లాలో సస్యమలం చేయాలన్న గొప్పతపులతో నాటి



దివంగత ముఖ్య మంత్రులు నందమూరి తారక రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలు వలు తీసుకొచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 200 రోజులు ఆవస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, సంక్షేమ పథకాల ను అమలు చేయకపోవడంతో రాష్ట్ర ప్రజలు నిరాశ నిస్పృహలతో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో రూ.17వేలకోట్ల విద్యుత్ చార్జీల న్ భారాన్ని ప్రజలపై మోపితే సహించేది లేదన్నారు. నష్టాల్లో ఉన్న డిస్కుల భారాన్ని ప్రజలపై మోపడం భావ్యం కాదని, వాటి నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర ఎగువ కాలువ నుంచి సాధ్యమైనంత ఎక్కువ నీటి సాధనకు కృషి చేయాలని వై మధుసూదన్ రెడ్డి సూచించారు. హంద్రీనీవా ప్రధాన కాలువ లైనింగ్ పనులను అనుమతించేది లేదని, అలాగైతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా తిరుగుబాటు తప్పదని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే శ్రీనివాసులు,పింజరి మాసుం వలి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులూ.. ఏం చేస్తున్నారు?

### నిబంధనలకు పాతరేసి యథేచ్ఛగా ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించిన విశ్వంభరా...

- ప్రవేశ పరీక్ష నిర్వహించకూడదని రూల్ ఎక్కడుందని బుకాయింపు..
- మేము ఏ శాఖ పరిధిలోకి వస్తామో మాకే తెలియదు అంటూ వితండవాదం...
- పదవ తరగతి పరీక్షలకు ముందు ప్రవేశ పరీక్షలు దేనికి సంకేతం..
- ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మ న్యూనతకు గురైతే ఎవరిది బాధ్యత..

### అధికారుల ఉదాసీనతతో చెలరేగిపోతున్న కోచింగ్ సెంటర్లు



**ప్రైవేట్ విద్యాసంస్థలు కావచ్చు.. కోచింగ్ సెంటర్లు కావచ్చు.. ప్రవేశ పరీక్షలు.. స్క్రీనింగ్ టెస్ట్.. టాలెంట్ టెస్ట్.. నిర్వహించకూడదన్నది ప్రభుత్వ నిబంధన. అయితే తాము ప్రభుత్వ నిబంధనలకు అతీతులమని.. అసలు మేము ఏ శాఖ పరిధిలోకి వస్తామో మాకే తెలియదు. ఇక తమపై చర్యలు తీసుకునే అధికారం ఎవరికి ఉందని విర్రవీగుతున్న విశ్వంభరా కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి ముక్కుతాడు, వేసేదెవ్వరు..?**

**ప్రవేశ పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మ నూన్యతకు గురయితే ఎవరిది బాధ్యత..?**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పూర్తి కాకమునుపే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటి కోచింగ్ ఇస్తామని విశ్వంబర కోచింగ్ సెంటర్ అనంతపురం రుద్రంపేట పివికెకే కళాశాల వద్దనున్న కట్టకిందపల్లి లో ఆదివారం ఉదయం 6 గంటలకే ప్రవేశ పరీక్ష నిర్వహించింది. ఇలాంటి ప్రవేశ పరీక్షలు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని విశ్వంభరా కోచింగ్ సెంటర్ వారి దృష్టికి తీసుకెళ్తే ప్రవేశ పరీక్షలు నిర్వహించకూడదని చెప్పేందుకు మీరెవరు.. ప్రభుత్వం అయితే ప్రవేశ పరీక్షలు నిర్వహించవచ్చు.. మేము నిర్వహిస్తే తప్పేంటని.. మాపై ఏ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారో చూస్తామని బరితెగింపు వ్యాఖ్యలు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి..? సదరు శాఖల అధికారులు అనధికారికం గా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న ఇలాంటి కోచింగ్ సెంటర్లపై తొలి దశలోనే కొరడా ఝులిపించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చి ఉండేది కాదేమో. విద్యాశాఖలోని కొందరు అధికారులను కొనేసి నామన్న ధీమాతో కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు చివరికి ప్రభుత్వ నిబంధనలనే ప్రశ్నించే స్థాయికి ఎదిగిన తీరు విద్యావేత్తలను సైతం ఆందోళనకు గురి చేస్తోంది.

విద్యార్థుల మేధోసంపతికి మార్కులు ఒకటే ప్రామాణికం కాదు. పదవ తరగతిలో సాదాసీదాగా పాస్ అయిన విద్యార్థులు ఎంతోమంది ఆ తర్వాత క్రమంలో అద్భుతాలు సాధించిన వారు ఉన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని ప్లస్ టు లోకి అడుగుపెడు తున్న ఈ దశ ఎంతో కీలకమైనది. అందుకే పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం సైతం విద్యా సంకల్పం పేరిట ప్రభుత్వ విద్యా సంస్థల్లో వందరోజుల కార్యక్రమానికి ఓ యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తుంది. కేవలం పదవ తరగతి సబ్జెక్ట్ పైనే దృష్టి సారించే విధంగా చర్యలు తీసుకుంటుంది. కొన్ని కార్పొరే ట్ విద్యాసంస్థలు తమ సొంత సిలబస్ విద్యార్థులపై రుద్దే ప్రయత్నం చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ విధంగా ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు ఎన్నో చర్యలు తీసుకుంటూ ఉంటుంటే. ఎక్కడో మారు మూల అనంత నగరానికి 15 కిలోమీటర్ల అవతల ఉన్న విశ్వంబరా వంటి కోచింగ్ సెంటర్ యదేచ్ఛగా పదవ తరగతి విద్యార్థులకు ఐఐటి కోచింగ్ ఇచ్చేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించిందంటే ఎంతటి ధైర్యం. విశ్వంబర వారు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఫెయిల్ అయిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మనున్యత భావనకు గురైతే ఎవరిది బాధ్యత..? ఇక్కడ ఇంకో విషయం చెప్పాలంటే.. తాము ఎనిమిది తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కూడా ఐఐటి కోచింగ్ ఇస్తామని విశ్వంబర కోచింగ్ సెంటర్ వారు బాహాటంగా చెప్పడం చూస్తుంటే ప్రభుత్వ శాఖల అధికారుల ఉదాసీనత విస్పష్టం అవుతోంది.




## రైతులపై భాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిం చాలని, ఎంఎస్ పి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ రైతు సంఘాలు చేపట్టిన ధర్నాలో రైతు లపై భాష్పవాయువు ప్రయోగించడం దుర్మార్గపు చర్య సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సి. జాఫర్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు పట్టు పడుతుంటే దానికి సమాధానం చెప్పకుండా బిజెపి పారిపోతోందన్నారు. ఈ విషయాలపై జాతీయ స్థాయి కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఈనెల 9, 10వ తేదీల్లో దేశవ్యాప్తంగా నిరసన ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఇతర సంఘాలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, పి .నారాయణస్వామి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, పెద్దయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నాప్పా యాదవ్, నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు పాల్గొన్నారు.

## అనంత కవిత్వం పుస్తకంలో కవి కుంచెశ్రీకి చోటు



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం ఎన్జీవో హోం లో ఆదివారం స్పందన అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అనంత కవిత్వం పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భం గా అనంత కవిత్వం పుస్తకాన్ని ప్రజా వైద్యశాల డాక్టర్ పి ప్రసూన ఆవిష్కరణ చేశారు. ఈ పుస్తకంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 16 మంది కవుల రచనలపై వ్యాసాలు పుస్తకంగా ప్రచురించారు. ఈ పుస్తకంలో జిల్లాకు చెందిన కవి రచయిత చిత్రకారుడు కుంచెశ్రీ రాసిన "మన మధ్యన మనిషి" కవిత్వ పుస్తకం పై ఆచార్య రాజపాళెం చంద్రశేఖర్ రెడ్డి "మనుషుల కవి కుంచె శ్రీ" అని అనంత కవిత్వం పుస్తకం లో ముద్రించారు. అనంత కవిత్వం పుస్తకాన్ని రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కవి కుంచె శ్రీకి అందజేశారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ : నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో పోలీస్ స్పోర్ట్స్, గేమ్ మీట్ ప్రారంభం

**-అనంతపురం అర్బన్ సబ్ డివిజన్, ఏ.ఆర్ విభాగం పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్**
**- మ్యాచ్ లో విజయం సాధించిన అనంతపురం ఏ.ఆర్ విభాగం జట్టు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ , గేమ్ మీట్ ప్రారంభమయ్యాయి. ఈరోజు అనంతపురం అర్బన్ సబ్ డివిజన్, ఏ.ఆర్ విభాగం పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈరెండు జట్ల మధ్య 15 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 110 పరుగులు చేయగా... తర్వాత బ్యాటింగ్ కు దిగిన అనంతపురం ఏ.ఆర్ పోలీసు జట్టు 12.5 ఓవర్లలో 114 పరుగులు చేసి గెలుపొందింది. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ రాముడు, ఎస్సై రుష్యేంద్రబాబు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపిన మిత్ర బృందం



నల్లమాడ, మేజర్ న్యూస్ : నౌక నిర్మాణ పరిశ్రమలో హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ (హెచ్ ఎస్ ఎల్ ) సృజనాత్మకత శ్రేష్టతకు గుర్తింపుగా నల్లమాడ మండలంలోని నేరాలవంకతండాకు చెందిన తిరుపతి నాయక్ కు న్యూఢిల్లీ లోని షాలాలో జరిగిన థర్డ్ పి ఎస్ యు పరివర్తన అవార్డును 2024 కార్యక్రమంలో భాగంగా రెండు ప్రతిష్టాత్మక అవార్డులను సంస్థ అందజేసినట్లు నల్లమాడ మండలం రెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన తిరుపతి నాయక్ మిత్ర బృందం నాగరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు. జలాంతర్గాములు కోసం టాగ్స్ లో వినూత్న పెండ ర్ అమరికకు గాను ఇన్నోవేటివ్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ అవార్డును, ఎస్ఎమ్ (డిజైన్) డైవింగ్ సపోర్ట్ వెస్ సేల్స్ లో తదితర వాటిలో గెలుపొంది అవార్డులు మండలం లో పలువురు తెలియజేశారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరువపల్లి గ్రామం లో ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్దలతో జ్యోతులు మోస్తూ, ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తిశ్రద్దలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, అర్చకులు, మహిళలు, చిన్నారులు, ప్రజలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్ని ఆటంకాలు సృష్టించినా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

### – శింగనమల నియోజకవర్గంలో తాను పుట్టడం అదృష్టంగా భావిస్తున్నా : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం అభివృద్ధికి ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించిన నియోజకవర్గంని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేటిదినపత్రిక సూర్యకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ శింగనమల నియోజవర్గంని తప్పకుండా అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలు తనను మరియు టిడిపి పార్టీని కూటమి ప్రభుత్వంని నమ్మి తనకు ఓటు వేశారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ముందున్న లక్ష్యం అని ఆమె తెలియజేశారు.ఏ కుటుంబంలో అయినా చిన్న చిన్న సమస్యలు ఉండడం పరిపాటేనని అలాగే పార్టీలో కూడా చిన్న చిన్న మనస్పర్ధలు, చిన్నచిన్న సమస్యలు ఉండడం పరిపాటేనని వాటిని పరిష్కరించుకొని ముందుకు వెళతానని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయిసముద్రం, శింగనమల, గార్లదిన్నె, నార్పల, యల్లనూరు, పుట్లూరు మండలాలతో పాటు అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా తాను ముందుకు వెళతానని తెలియజేశారు. నియోజవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే నాయకులు, అధికారులు, ప్రజల అభీష్టం మేరకు ఒక ప్రణాళిక సిద్ధం చేశామని ఆ ప్రణాళిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు.ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు.మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాలను కూడా అభివృద్ధి చేస్తామని ఆమె తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలో ఏ నాయకుల పైన,ఏ కార్యకర్తపైన తనకు ఎటువంటి కక్ష సాధింపు లేదని తెలిపారు.

తన తాత బండారు నారాయణస్వామి ఆశయం కోసం, తన నాన్న బండారు రవికుమార్ లక్ష్యం నెరవేర్చి తాను మంచి ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకుంటానని తెలిపారు. నియోజకవర్గాన్ని తప్పకుండా అభివృద్ధి చేసి తీరుతానని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలో తాను పుట్టడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. అందుకే శింగనమల నియోజకవర్గంనకు తాను తన కుటుంబం రుణపడి ఉంటుందని తెలియజేశారు.శింగనమల నియోజవర్గాన్ని అభివృద్ధి చేసి తనకంటూ ఓ చెరగని ముద్ర వేసుకుంటానని ఎమ్మెల్యే శ్రావణి తెలియజేశారు.

## 1వ డివిజన్లో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

**– జోగి రాజేంద్ర ఆధ్వర్యంలో ఒకేరోజు 500కు పైగా సభ్యత్వాలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని ఒకటవ డివిజన్ లో గల మహాత్మా గాంధీ నగర్, లెక్చరర్ కాలనీలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరందుకుంది. టిడిపి యువ నాయకులు జోగి రాజేంద్ర ఆధ్వర్యంలో ఆదివారం ఒక్కరోజే 500 కు పైగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా జోగి రాజేంద్ర మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరితో సభ్యత్వ నమోదును చేయిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికే మనకు ఓటు వేసిన వారి వద్దకు వెళ్లి టీడీపీ చేస్తున్న కార్యక్రమాల గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు తీసుకుంటే రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం, ఎవరైనా అనుకోకుండా మరణిస్తే మట్టి ఖర్చులకు రూ.10 వేలు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంటే సమాజంలో ఒ?క గౌరవం ఉందన్నారు. కార్యక్రమం లో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు, 1వ డివిజన్ కన్వీనర్ ఖాదర్ వలీ, నాయకులు ఎర్రిస్వామి, రంగా, వడ్డే లక్ష్మీ, నారాయణ, నాగరాజు యాదవ్, చక్రి, చంటి, గౌస్, సాయి, నాగరాజు గౌడు, అరుణ్, మహేష్ ఆచారి, శివ రుద్రయ్య, ప్రవీణ్, భరత్, గోసాల బాలకృష్ణ, మహమ్మద్, హరి, కృపాకర్, దినేష్, రాహుల్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరంకు అపూర్వ స్పందన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో జనసేన పార్టీ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎంజీఎం హై స్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సుధన్ రెడ్డి, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేశ్, బాలాజీ టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప , టీడీపీ పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, బీజేపీ ఆదర్శ్, వీరితో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ వల్లా నియోజకవర్గంలో లోని ప్రజలకు ఎంతో ఉపయోగ పడింది అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ టీడీపి మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి, కిరికేర రాము,జిల్లా కార్యదర్శి ఎవి రమణ, జనసేన హిందూపురం పట్టణ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, చిలమత్తూరు మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, అగ్గి శ్రీనివాసులు, లేపాక్షి నాయకులు లోకేష్, బాలాజీ, హిందూపురం సీనియర్ నాయకులు బొంచెరువు భాస్కర్, లక్ష్మణ్ మూర్తి, అంజినేయలు, మోహన్, వినోద్, జగదీష్ గాజుల నాగభూషణ, హనుమంతు, నాగరాజు, జనసైనికులు తదితరలు పాల్గొన్నారు.

## భక్తరహళ్లి నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ..

మడకశిర మేజర్ న్యూస్:మండల పరిధిలోగల భక్తరహళ్లి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదివారం రోజు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిచారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు ఈ పూజా కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు భక్తాదులు పాల్గొన్నారు.



# ఉద్యాన, కంది పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎమ్మెల్యే సొంత వ్యవసాయక్షేత్రంలో డ్రోన్ల ద్వారా మందులు పిచికారీ..**
**-శాస్త్రవేత్తలతో కలిసి పలు రకాల పంటలు పరిశీలన..**
**-రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలన్న ఎమ్మెల్యే సునీత...**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రస్తుతం జిల్లాలో సాగులో ఉన్న ఉద్యానవన పంటలు, కంది పంట విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చెంద్రాయుడు మరియు ఇతర శాస్త్రవేత్తలు డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ హరిణి, డాక్టర్ యుగంధర్, డాక్టర్ శిరీష తదితరులతో కలిసి ఆమె పంటలను పరిశీలించారు. ఆదివారం రామగిరి మండలం వెంకటాపురం, నర్సంపల్లి గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. కంది, చీనీ, సపోటా, సీతాఫలం, కొబ్బరి తోటలు, అల్లనేరేడు, ఉసిరి, చింత వంటి పంటలను పరిశీలించారు. ప్రధానంగా కంది పంటకు మరూకా మచ్చల పురుగు ఆశించి 60% వరకు దెబ్బతిన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వెంటనే జిల్లాలో రైతులందరికీ తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. అలాగే ఉద్యాన పంటల్లో అధిక దిగుబడి సాధించేందుకు రైతుల పొలాల వద్దకు వెళ్లి సలహాలు ఇవ్వాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారులతో పాటు శాస్త్రవేత్తలు కూడా నిత్యం పొలాలను పరిశీలించాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చెంద్రాయుడు మాట్లాడుతూ కంది పంటకు మరూకా మచ్చల తెగులు ఆశించి చాలా వరకు దెబ్బతిందని... తాము సూచించిన విధంగా ఒరాజెన్ మరియు నీమ్ ఆయిల్ మందులు పిచికారి చేసుకోవాలని సూచిస్తూ పరిటాల సునీత సొంత వ్యవసాయక్షేత్రంలో డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేయించారు. అలాగే చీనిలో ఇనుపదాతు లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అందుకు మల్టీ సెవెన్ అనే ఇనుప దాతును పిచికారీ చేస్తుకోవాలన్నారు. సీతాఫలం కూడా ఆశించిన దిగుబడి వస్తోందన్నారు. కొబ్బరి పంటలో ఈస్ట్ వెస్ట్ రకంకి నల్లి పురుగు ఆశించిందని... దీనికి కూడా పిచికారి చేసుకోవాలన్నారు. రైతులు నష్టపోకుండా ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రైతులు కూడా తమకు తోచిన మందులు పిచికారి చేసుకోకుండా శాస్త్రవేత్తలు సూచించిన విధంగా మెలుకువలు పాటించాలని సూచించారు..

# ఉపాధ్యాయుని మృతికి కారకులైన వారిని శిక్షించాలి

**- యుటిఎఫ్ డిమాండ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాయచోటి ఉపాధ్యాయుని మృతికి కారకులైన వారిని వెలువెంటనే కఠినంగా శిక్షించాలని యూత్ జిల్లా అధ్యక్షులు సెట్టిపి జయ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజాజ్ అహమ్మద్ కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి అని తెలిపారు. రాయచోటి పట్టణంలోని కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇజాజ్ అహమ్మద్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. తొలుత పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. 42 సంవత్సరాలు ఉన్న ఇజాజ్ అహ్మద్ ఇంకా 20 సంవత్సరాలు సర్వీస్ ఉండగానే ఇలా దురదృష్టంగా మరణించడం వారి కుటుంబానికి తీవ్ర నష్టమని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబానికి నష్ట పరిహారం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే పాఠశాలలో నైతిక విలువలు పెంపొందించే చర్యలు అధికారికంగా చేపట్టే విధంగా మేధావులు, ఉపాధ్యాయ సంఘాలతోను, ప్రజా సంఘాలతో చర్చించి, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులు హనుమంతరావు, రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, అమర్ నారాయణరెడ్డి, సకల చంద్రశేఖర్ ,పెద్దకోట్ల సురేష్, సాయి గణేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కోశాధికారి సుదర్శన గుప్తా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని అధ్యక్షులు జయ సింహా, కోశాధికారి సుదర్శన్ గుప్తా క్యాంపు చైర్మన్ పెరుమాళ్లదాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం కోడలు దాసరి రమాదేవి, కుమారుడు డివి.వెంకటేశులు (చిట్టి) అండ్ సన్స్ వారు వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో 134 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలను నిర్వహించగా అందులో 82మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరికి ఉచిత వసతి, ఉచిత రవాణా సౌకర్యం, ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అపేక్ష రోగులకు కంటి వైద్య పరీక్షలను నిర్వహించి, కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం డాక్టర్ అపేక్ష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కంటిని కనీసం సంవత్సరానికి ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. నేడు చిన్న పిల్లలతో మొదలుకొని పెద్దలు వరకు కంటి పట్ల వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. కన్ను కనపడకపోవడం అనేది ఒక అద్దాలతో మాత్రమే సరికాదని, కంటిలో నరం సమస్య కానీ పొర సమస్య కాని ఉండవచ్చునని తెలిపారు. తదుపరి ముఖ్యంగా షుగరు, బిపి ఉన్నవారు కచ్చితంగా ప్రతి సంవత్సరం ఒకసారి అయినా రెటీనా పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్లు, టీవీలు చూడరాదని, అలా చూస్తే కంటికి గ్లాస్ పవర్ అనేటువంటిది రావడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ని సంప్రదించకుండా మెడికల్ స్టోర్ లో ఎటువంటి కంటి డ్రాప్స్ తీసుకోకూడదని తెలిపారు. అలా తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ కూడా సోకుతుందని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ కమిటీ వారు హాస్పిటల్ డాక్టర్ను, క్యాంపు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు, రమేష్ బాబు, రామకృష్ణ, శివయ్య, కొండయ్య, శ్రీనివాస్ రెడ్డి, గట్టు హరినాథ్, ఇన్నర్ వీల్ క్లబ్బు రాజేశ్వరి, అంబిక, వాలంటీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# దంతాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**- దంత వైద్యులు వివేక్, విక్రమ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దంతాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని దంత వైద్యులు వివేక్, విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల డాక్టర్ కుళ్లాయప్ప గారి ఆషా హాస్పిటల్ లో దంతముల కొరకు "ఉచిత దంత వైద్య శిబిరమును" నిర్వహించారు. ఆషా హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం దంత వైద్యులు వివేక్ ,విక్రమ్ మాట్లాడుతూ విద్యార్థులకు కూడా ఉచిత దంత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రతి ఆదివారం ఈ ఉచిత క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు, విద్యార్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు వెంట తీసుకొని రావాలని తెలిపారు. వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికీ దంత వైద్య పరీక్షలను నిర్వహించడంతోపాటు, దంతాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 30మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రతి సోమవారం ఉచిత చర్మ వైద్య శిబిరము కూడా నిర్వహిస్తున్నట్లు వారు ప్రత్యేక చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ నీరజ చే వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుళ్లాయప్ప, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

**- జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ లాజర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో, కొత్తపేట మున్సిపల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (3 పరీక్షా కేంద్రాలు) పరీక్షా కేంద్రాలలో ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ లాజర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ముగ్గురు చీఫ్ ఆఫీసర్లు, ముగ్గురు డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో పాటు ఇన్విజిరేటర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులకు గాను 234 మంది పరీక్షలకు హాజరు హాజరు కావడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో 168 మంది విద్యార్థులకు గాను 162 మంది విద్యార్థులు హాజరు, తదుపరి పట్టణములోని కొత్తపేటలో గల మున్సిపల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 153 మందికి గాను 147 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో 561 మంది 543 మంది విద్యార్థులు హాజరుకాగా 96.8 శాతము నమోదు కావడం జరిగిందన్నరు. పరీక్ష ఫలితాలు మరో రెండు నెలలు రాగలవని తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాలలో తాను ఆకస్మికంగా పరిశీలించడం జరిగిందని, పరీక్షా విధి విధానాల్లో తగిన సలహాలను సూచనలను పరీక్ష కేంద్ర ఇన్విజిలేటర్లకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్ష చీఫ్ అధికారులు సుమన, రమేష్, శైలజ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ప్రమీల, ఉమాపతి, అనంత పద్మనాభులు, పరీక్షా సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో నివాసముంటున్న కానాల హరీష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమి తమైనాడు. సమాచారం అందుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు వ్యాధిగ్రస్తుని ఇంటికి చేరుకొని, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున రూ.35,000ల నగదును అందజేశారు. హరీష్ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దాతలు ఎవరైనా ఆర్థిక సహాయము సహాయము అందించాలని కోరారు. హరీష్ కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు కూడా కలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తల్లం నారాయణమూర్తి, ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు సాయి ప్రసాద్, రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం...

## బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసరెడ్డి



పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం శనగల గూడూరు గ్రామంలో ఆదివారం నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుటూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధిలో భాగంగా సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వాలు చేయిస్తున్నామని తెలియజేశారు. రైతుల కోసం ఎరువులకు సబ్సిడీలు, డ్రిప్ సబ్సిడీలు, రైతు పరికరాలకు సబ్సిడీలు ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి నరసింహారెడ్డి, భీమలింగేశ్వర్ రెడ్డి,ధర్మ ప్రచార ధనుంజయ రెడ్డి, అనంత శివారెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎన్జీవో హెూం నందు ఆదివారం డాక్టర్ కరీం రుమాని ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, డాక్టరేట్ డిగ్రీ హెూల్డర్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు గ్రహీతలను ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ వారిని సన్మానించారు. నా రోజుల్లో మరింతగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ముజఫర్ అలీ, షహమీరి ఎక్స్ వైస్ ఛాన్సర్ డాక్టర్ అబ్దుల్ హాఖ్, ప్రొఫెసర్ బషీర్ అహ్మద్ రిటైర్డ్ హెచ్,ఓడి ఉర్దూ విభాగం( శ్రీ ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి) ప్రొఫెసర్ అమీనుల్లా అమీన్, కే.అజి ముల్లా, డాక్టర్ ఇర్ఫాన్ కౌసర్, మహమ్మద్ ఇర్షాద్, ఆరిఫ్ అమిని, కదిరి మెరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ శంఖారావం సభను విజయవంతం చేయండి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని తిమ్మమ్మ మర్రి మాను వద్ద ఆదివారం నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ సభ విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను వద్ద హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం హిందూ సమ్మేళనం మహా సభ ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి 5 న విజయవాడలో జరిగే హిందూ శంఖారావం మహాసభకు సంబంధించి నటువంటి పలు విషయాలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతం వ్యవసాయ ప్రముఖ్ సుధాకర్ ,వి హెచ్ పి మండల ఇంచార్జ్ గోపాల కృష్ణ పలు సూచనలు చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఈ బహుత్తర కార్యక్రమంలో ప్రతి హిందువు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్నటు వంటి దాడులు అరికట్టాలని ప్రభుత్వాలకు డిమాం డ్ చేశారు. కార్య క్రమంలో ఎంపిడివో అంజినప్ప,రెవెన్యూ మండల కన్వీనర్ జయరాములు, వెంకటనారాయణ, శ్రీనివాసులు, రమణ, అం జనేయులు, యోగీశ్వర,భాస్కర్ రెడ్డి,గణేష్ నాయక్,దేవా తదితర హిందూ సోదరులు, యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయానికి ఆదర్శ రైతు మంచి నీటి బోరు వితరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానం ఆవరణలో ఆదివారం మండలంలోని లింగాలిపల్లికి చెందిన అయ్యప్ప భక్తుడు టమోటా పంట సాగు ఆదర్శ రైతు దేవరింటి ఓబుళరెడ్డి భక్తుల సౌకర్యార్థం ఆదివారం మంచి నీటి బోరు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు.గత ఒకటిన్నర దశాబ్దాల కాలం పాటు టమోటా సాగు చేసుకుంటూ ప్రతి యేటా స్వామివారి మాలధారణ దీక్ష చేసి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని రావడం తో కోరికలు తీర్చే బండపై శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఆదర్శ రైతు మంచి నీటి బోరు ఏర్పాటు చేయగా 220 అడుగుల్లో పుష్కలంగా నీళ్ళు ఉప్పొంగి నట్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆదర్శ రైతు, అయ్యప్పస్వామి భక్తుడు దేవరింటి ఓబుళరెడ్డి, కుమారులు సాయినాథ్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులకు భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

# హిందూ సమ్మేళనం హైందవ శంఖారావంను విజయవంతం చేయండి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రామాలయంలో హిందూ సమ్మేళనం సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గానే చలో విజయవాడ జనవరి 5 న హైందవ శంఖారావం బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి ప్రసాదం యొక్క పవిత్రత విషయంలో వెలుబడిన సమాచారం ప్రపంచవ్యాప్తంగా హిందువులను కించపరిచినట్లు జరిగిందని ఈ విషయం యావత్ లోకానికి, అక్రోసానికి గురి చేసిందన్నారు. ఈ మధ్య కాలంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.భారతదేశం స్వాతంత్రాన్ని పొంది 78 సంవత్సరాలు పూర్తయిన హిందువులకు మాత్రమే తమ దేవాలయాలు నిర్వహించుకునే హక్కు నేటికీ రాలేదన్నారు. హిందూ దేవాలయా లను ప్రభుత్వ నియంత్రణ నుంచి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగి ఒక ఉత్తమ ఆధ్యాత్మిక వ్యవస్థకు ఏర్పాటుచేసి అప్పగించాలన్నారు. అందుకోసం వెంటనే చట్ట సవరణ చేయాలని విశ్వ హిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుడుతుందన్నారు. అందులో భాగంగానే దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి



కలిగిస్తూ చట్ట సవరణ చేయాలని కోరుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల గవర్నర్లకు మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ధర్మ ప్రచారక్ బూర్గుల సుధాకర్, గోరంట్ల ఖండ ధర్మ ప్రచార లక్ష్మీనారాయణ , విశ్వహిందూ పరిషత్ నల్లమాడ అధ్యక్షుడు డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, శంకర్, అంజనమ్మ, ఎం. రవికుమార్, వెంకటరాముడు, వెంకటమ్మ, గంగరత్న మ్మ, చిన్నాదేవి, గురుమూర్తి, పెమ నకుంటపల్లి, రాగానిపల్లి, గోపేప ల్లి, నల్లమాడ కుటాలపల్లి ,సోమ గుట్టపల్లి, గ్రామాల భజన మండలి పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహిస్తాం...

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న వినియోగదారుల సంఘాలు ఈనెల 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు సురేష్ కుమార్ తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య తెలియజేసింది. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి ఆరామం నందు శ్రీ సత్యసాయి జిల్లా వినియోగదారుల సంఘం సమావేశమై జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు గురించి చర్చించారు.జిల్లా ఆహార భద్రతాధికారి గణేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సంఘాలు పటిష్టంగా ఉన్నప్పుడే వినియోగదారులకు సరైన సేవలు అందుతాయని, అందుకోసం గ్రామ స్థాయి నుండి వినియోగదారుల సంఘాలు వినియోగదారుల చట్టాలపై అవగాహన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడు



తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పోల ప్రభాకర్, అన్నదాత రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటలక్ష్మి నారాయణమ్మ, పరిగి వెంకటరమణప్ప, గోరంట్ల చలపతి, కుల్లాయప్ప, వెంకటేశులు ,అశుబి , శ్రీరామ్ , రవీంద్ర, పాల్గొన్నారు.

# కోడి పందాల శిబిరంపై దాడి

## ఎస్సై రాజశేఖర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలోని పట్నం స్టేషన్ పరిధిలోని తిమ్మ నాయన పాలెం శివారులో నిర్వహి స్తున్న కోడిపందాల శిబిరంపై ఆదివారం ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 5 మందిని అరెస్టు చేసి వారి నుండి, రెండు పందెం కోళ్ళు, నాలుగు ద్విచక్ర వాహనాలు, 3060 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాలు తమకు వచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిర్మానుష ప్రదేశాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న సమాచారం తెలిసినా ప్రజలు తమకు తెలియజేయాలని ఎస్సై కోరారు.

# జిల్లాస్థాయి ఫుట్‌బాల్ లీగ్ పోటీల్లో మడకశిర జట్టు విజయం..




మడకశిర మేజర్ న్యూస్: రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ , అనంతపూర్ స్పోర్ట్స్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ జిల్లా స్థాయి లీగ్ పోటీ లు ఆర్,డి,టి గ్రౌండ్ లో జరిగా యి ఉమ్మడి జిల్లాలోని మండల స్థాయి ఫుట్బాల్ జట్టు పోటీలలో పాల్గొన్నాయి మడకశిర జట్టు లీగ్ పోటీలలో మండల జట్లతో పోటీపడి ఫైనల్ కు చేరుకుంది ఫైనల్ మ్యాచ్లో హిందూపురం మడకశిర జట్లు తలబడ్డాయి ఎంతో ఆసక్తికరం గా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్లో హిందూపురం జట్టు విజేతగా నిలవగా మడకశిర జట్టు రన్నర్స్ గా నిలిచింది. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు స్పోర్ట్స్ అథారిటీ వారు షీల్డ్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల ప్రాంతంలో ఉన్న మడకశిర జట్టు జిల్లా స్థాయిలో రన్నర్స్ గా నిలవడానికి కారకులైన మడకశిర ఫుట్బాల్ అసోసియేషన్ నాగభూషణం నవీద్ బాలాజీ జగదీష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన క్రీడాకారులు తదితరులు.

# వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : ఆర్డీవో

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం ఏర్పాటు కోసం సమావేశం కల్లూరు మార్కెట్ సబ్ కమిటీ, నందు రైతులతో జరిగినది.వరి 2300/- కటల్స్ కనీస మద్దతు ధర ప్రభుత్వం కొంటుంది అని ఆర్డీవో కేశవ నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేమ శాతం 17 % లోపు ఉండాలి అని ఒక విదంగా గింజలి ఆరపెట్టాలి అని తేలిపారు. 48 గంటలు లో రైతు అకౌంట్ లో నగదు జామ చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఈరమ్మ మండల వ్యవసాయ



అధికారి సోమశేఖర్ వ్యవసాయ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టపర్తి ఫారెస్ట్ సమీప ప్రాంతాల్లో

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా : ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి రూరల్ శివారు ప్రాంతాల్లో నిర్మానుష్యమైన ప్రదేశాల పై పోలీసులు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. బహిరంగంగా మద్యం సేవించడం, గ్యాంబ్లింగ్, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిగా పెట్టే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న శ్రీకారం చుట్టారు. ఆదివారం పుట్టపర్తి ఫారెస్ట్ సమీప ప్రాంతాలైన అమగొండపాల్యం, కంబాలపర్తి పరిసరాల నిర్మాణస్యమైన ప్రాంతాల తో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.



ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్



స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా డ్రోన్ కెమెరాల తో పుట్టపర్తి సమీప ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

# నవీకరణ వల్ల విద్యుత్ అంతరాయం

### – వినియోగదారులు సహకరించాలి విద్యుత్ ఏడిఏ ఉదయ్ కుమార్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా నిమిత్తం యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఎర్తి ఇంగ్ పనులు చేపట్టడం జరిగిందని ఈ సంద ర్భంగా సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున వినియోగదారులు సహకరించాలని కదిరి విద్యుత్ ఏడిఏ ఉదయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో దెబ్బతిన్న, రాకపోకలకు ఇబ్బందులు ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడం, రహదారి ప్రక్కన ఎత్తయిన స్తంభాలు ఏర్పాటు చేయడం, ప్రమాదకరంగా ఉన్న స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, మండల కేంద్రంలో సుమారు 100 స్తంభాల ఏర్పాటు చేపట్టనున్నామని, అలాగే లో వోల్టేజ్ సమస్య పరిష్కరించడానికి వినియోగదారుల అవసరాలకనుగుణంగా విద్యుత్ సరఫరా అందించడానికి ఆర్థిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు స్వల్ప మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పడే విద్యుత్ సరఫరా అవాంతరాలను గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.

# గూనిపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని గూనిపల్లి గ్రామంలో ఆదివారం ఉపాధి క్షేత్ర సహాయకుడు శ్రీనివాసులు మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఆదేశాల మేరకు గూనిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభించారు ఉపాధి క్షేత్ర సహాయకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆదేశాల మేరకు గూనిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా చేస్తున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల జోలికొస్తే క్రిమినల్ కేసులు తప్పవు

### – దొంగ పట్టాలు, భూ కబ్జాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశం – ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు తప్పవని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన రియాల్టర్లు, స్టాప్ రైటర్లు అధికారులు, పట్టణ వాసులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కదిరి సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు, ఆర్డీవో ఎస్ఎస్ఎన్ శర్మ, తాసిల్దార్ మురళీకృష్ణ, రియాల్టర్లు, స్టాంప్ రైటర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వైసిపి పాలన లో కొందరు నాయకులు ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడ్డారని, అక్రమం గా లేఅవుట్లు వేశారని, మున్సిపల్ అనుమతి లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వేశారన్నారు. టిడిపి పాలన లో అధికారులను బెదిరించి పనులు చేసుకోవాలని చూస్తే ఆ పనులు జరగవని ఈ ప్రభుత్వంలో అలాంటి పనులు జరగవని కబ్జాదారు లకు గట్టిగా హెచ్చరించారు. సంపాదించుకోవడానికి



సరైన మార్గంలో వెళ్ళండి అని.. అక్రమ మార్గంలో వెళ్లాలని చూస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దొంగ పట్టాలు, దొంగ పట్టాదారు పాసు పుస్తకాలు, ప్రభుత్వ భూములు కబ్జాలపై పూర్తిస్థాయి లో విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే కందికుంట అధికా రులకు ఆదేశించారు. వైయస్సార్సీపి నేతలకు ఫిర్యా దు చేసిన విచారణ చేపట్టాలని అధికారులకు సూచిం చారు. పార్టీ వారు తప్పు చేసిన ఉపేక్షించే పరిస్థితి లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో వైసీపీ నాయకులు జమిలి ఎన్నికల వస్తాయని పగటి కలలు కంటు న్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఐదు సంవత్సరాల తర్వాత నే అని తెలిపారు. ఊరు అభివృద్ధి కోసం పాటుపడ తానని ఎమ్మెల్యే కందికుంట తెలియజేశారు. ఇందులో ఎలాం టి కక్ష సాధింపు లేదని ఎమ్మెల్యే తెలియజే శారు. కొన్ని సంవత్సరాలుగా అక్రమ లేఅవుట్లు రూపేనా దోచుకుంటున్నారని, ప్రజలను కాపాడుకోవాలని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం లో వ్యాపారులు, దళారులు, స్టాంప్ రైటర్ల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వచ్చే రోజులలో సెంటు, రెండు సెంట్లు కొనుగోలు చేసిన వారు, తెలియక ఇన్డివిజన్ అక్రమ లేఅవుట్లు కొనుగోలు చేసిన వారికి ఎలా రెగ్యులర్ చేయాలో వచ్చే వారం రోజుల్లో గా వారి ఇబ్బందులను పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలియజేశారు. ప్రజలకు సుపరిపాలన అందించేలా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రియాల్టర్లు , వ్యాపారులు, ప్రజలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## అసాంఘిక కార్యకలాపాలకు

# దూరంగా ఉండండి

### – సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల పల్లెనిద్రలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పల్లెనిద్ర కార్యక్రమాలలో పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలలో ఆయా పోలీసుల నిన్న రాత్రి పల్లెనిద్రలు చేపట్టారు. గ్రామాలలో ఉన్న చావిడి, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రచ్చకట్టలను వేదికగా చేసుకుని అక్కడే నిద్ర చేశారు. ఆయా సి.ఐ లు, ఎస్సైలు గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. అందరూ కలిసి మెలసి ప్రశాంతంగా జీవించాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు జోలికెళ్లకుండా ఉండాలన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని... ఒక్కసారి కేసుల్లో ఇరుక్కుపోతే జీవితాలు నాశనమడం ఖాయమన్నారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ చట్టాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, డయల్ – 100/112, తదితర అంశాలపై అవగాహన చేశారు. గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి పరిష్కారం చూపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే టోల్ ఫ్రీ నంబర్1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.



# 1972-75 పూర్వ బీకాం విద్యార్థుల ఆత్మీయ కలయిక

## - గురువులకు పాదాభివందనం చేసి గురుభక్తిని చాటారు





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఎప్పుడో 1972-75లో బీకాంలో విద్యాభ్యాసాన్ని అభ్యసించి ఇప్పటికీ 50 ఏళ్లు గడిచిన ఆనాటి తీపి జ్ఞాపకాలను నేడు నెమరు వేసుకుంటూ 50ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనాడు చదివిన ఊర్లోనే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించి ఒకరిని ఒకరు కలుసుకొని కర్మయం తన్మయం చెందారు ఆనాటి పూర్వపు విద్యార్థులు హిందూపురం పట్టణంలోని ఎస్‌డిజిహెచ్ కాలేజీలో 19 72- 75 సంవత్సరంలో బీకాం పూర్తిచేసుకున్న ఆనాటి పూర్వ విద్యార్థులు వైసిరీత్యా వయసు మీద పడినప్పటికీ స్నేహానికి అడ్డురాదు వయసు అనే విధంగా ఎక్కడెక్కడో స్థిరపడినప్పటికీ అందరూ ఏకమై ఒకచోట సమావేశమై తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కుటుంబ వాతావరణన్ని తలపించేలా ఒకరికొకరు ఆత్మీయతలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆర్‌అండ్‌బి బంగ్లాలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులైన కళాశాల లెక్చరర్లు సుబ్బారావు, కృష్ణమూర్తి లను పూర్వ విద్యార్థులు ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం పట్టణంలోని అంద విద్యార్థుల పాఠశాలలో విద్యార్థులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ జడ్జి సూర్యనారాయణ గౌడ్, కెంపుల లక్ష్మీనారాయణ, సూర్య ప్రకాష్ రావు, భరత్ రాజు, చంద్రశేఖర్, భాష చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు సమాజ రక్షకులు

## - నూతన సీఐ, ఎస్సైలను సత్కరించిన ముస్లింలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అర్బన్ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం నూతన సీఐ శివ రాముడు, నూతన ఎస్సై ఇషాక్ భాషాల ను ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షు డు కలందర్ ఆధ్వర్యం లో స్థానిక ముస్లిం మత పెద్దలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలందర్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల అణచివేత, పౌరుల ఆస్తి, ప్రాణాలకు రక్షణ గా నిలుస్తున్న పోలీసులు సేవలు వెలకట్టలేనిది పౌరుల ప్రాణ రక్షణకు తమ ప్రాణాలు సైతం అర్పించే త్యాగులు పోలీసులు అన్నారు. ప్రశాంతమైన సమాజ స్థాపన లో పోలీసుల బాధ్యత ఎంతో ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం వ్యక్తిగత జీవితాలను సైతం త్యాగం చేస్తున్నారన్నారు. ప్రతి పౌరుడు లా అండ్ ఆర్డర్ను గౌరవిస్తూ పోలీసులకు సహకరించడం తమ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్ వలీ, జామియా మసీదు ముతవల్లి వలి సాబ్, చింతపండు షబ్బీర్, బాబు సాహెబ్, చాంద్ భాషా, అల్లా బకాష్, కుతుబుద్దీన్, షబ్బీర్, ముస్తాక్, ఇర్ఫాన్, యాసిన్, మైను, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠసమారాధన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంతల పల్లి గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వీరకేతప్ప వైకుంఠ సమారాధన కార్యక్రమం ఆదివారం కుటుంబసభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల హాజరయ్యారు. ఆనంతరం ఆయన వీరకేతప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరకేతప్ప కుటుంభ సభ్యులను ఆయన ఓదారుస్తూ వారికి మనోధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని వీరకేతప్ప కుటుంభ సభ్యులకు గుండుమల భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కళ్ళుమర్రి మరియు కొడిగేపల్లి పంచాయతీలా తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆచూకి తెలపండి : ఎస్ఐ



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని రామస్వామి గుడి వీధికి చెందిన చాకలి రాఘవ శనివారం రాత్రి నుండి కనిపించడం లేదని వారి కుటుంబ సభ్యులు నార్పల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సాగర్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ చాకలి రాఘవ డ్రైవర్ గా నార్పలలో గుర్తింపు వుందనీ తెలియజేశారు. తన సెల్ ఫోను, ద్విచక్ర వాహనం ఇంటిలోనే పెట్టి కనిపించకుండా వెళ్లిపోయాడని సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతోందని తెలియజేశారు. తమకు కుటుంబ సభ్యులు అందించిన ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్ లను పరిశీలించామని తెలిపారు. నార్పల క్రాసింగ్ లో సీసీ ఫుటేజ్ లను పరిశీలించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా రాఘవ కోసం గాలిస్తున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఎవరికైనా అచూకీ తెలిస్తే చాకలి రాఘవ వయస్సు 44 సంవత్సరాలు,చామని ఛాయా తో వుంటారని ఎవరికైనా కనబడితే 9490107853, 9581081108 సెల్ నెంబర్లకు సమాచారం అందించగలరని ఎస్సై సాగర్ తెలిపారు.

# టిడిపి ఆధ్వర్యంలోశ్రీ అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ..



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వసుంధర దేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బెంగళూరు రోడ్డు నందు వెలిసియున్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు, అన్నదాన భవన్ నందు భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకులు నిస్వార్ధ సేవకులు బాలయ్య బాబు వసుంధర దేవికి ఆ భగవంతుని ఆశీస్సులు భక్తాదులో ఆశీస్సులతో నిండు నూరేళ్లు అన్యోన్యంగా ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి భక్త బృందం, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.